## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువ నేత లోకేష్

రాయచోటి, జనవరి 27 ప్రభాత వార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో యువగలం పాదయాత్ర చేసి రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చిన యువ నేతగా గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో యువగలం పాదయాత్ర చేసి ఈనెల 28వ తేదీ నాటికి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న శుభసంకల్పంగా సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 40 సంవత్సరాల చిన్న వయసులోనే పాదయాత్ర చేసి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన నేతగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. రాష్ట్రంలో 5 కోట్లమంది ప్రజల ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల కష్టాలు వింటూ, వారి కన్నీళ్లు తుడుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించడంతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం నుంచి నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తనగళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారు. ఇందులో కొందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకున్న సమయంలో యువనేత లోకేష్ వారిని ఊరడించి నేనున్నానంటూ అండగా నిలిచారన్నారు. సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ఆ హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా ప్రతినెల 1వ తేదీనే ఉద్యోగస్తుల లాగా అవ్వ, తాతలకు పెన్షన్లు, వారి ఇంటి ముంగిటికే వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు ఇతర రాష్ట్రాల నుంచి పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ను పరిశ్రమలహాబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తూచా తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు గత అరాచక పాలనకు స్వస్తి పలికి నేడు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పూర్తయిన తర్వాత తిరిగి మళ్ళీ టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని కోరే మంచి ప్రభుత్వానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు.



- యువగళం పాదయాత్ర మొదలై రేపటికి రెండేళ్లు
- సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుంది
- ఆంధ్రప్రదేశ్ ను పరిశ్రమల హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుంది
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, వన్‌టౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్

కడప క్రైం, జనవరి 27, ప్రభాతవార్త: కడప నగరంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, వన్‌టౌన్ పీఎస్‌లను జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎల్‌హెచ్‌ఎం (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం)పై ఆరా తీశారు. వీడియో వాల్ పరిశీలించారు. నగరంలో సీసీ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రోడ్ల మరమ్మతుల నేపథ్యంలో పని చేయని చోట్ల సీసీ కెమెరాలు తిరిగి పునరుద్దరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వన్‌టౌన్ పీఎస్‌ను సందర్శించి స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్‌డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు. పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ గురించి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జావేద్‌ను అడిగి తెలుసుకున్నారు. క్రమబద్దీకరణపై జావేద్‌కు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ రామకృష్ణ, కమాండ్ కంట్రోల్ ఎస్సై జీవన్‌రెడ్డి, వన్‌టౌన్ ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పెద్ది రెడ్డి మాధవరెడ్డి సేవలు మరువలేనివి

**:మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి**

బద్వేలు అర్బన్ ,జనవరి27, ప్రభాతవార్త : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగి పెద్ది రెడ్డి మాధవరెడ్డి సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డితో పలువురు నాయకులు అన్నారు. సోమవారం తంగేడుపల్లె గ్రామంలో పెద్ది రెడ్డి మాధవరెడ్డి పెద్దకర్మ వారి కుటుంబ సభ్యులు పెద్దిరెడ్డి సుశీలమ్మ, ఆమె కుమారులు పెద్ది చెన్న క్రిష్ణారెడ్డి, ఆనందమోహన్‌రెడ్డి, పద్మలత ల ఆధ్వర్యంలో పెద్దకర్మ కార్య క్రమాన్ని వారి స్వగ్రామమైన బి.కోడూరు మండలం, తంగేడుపల్లెలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తంగేడుపల్లెగ్రామవాసి అయిన పెద్దిరెడ్డి మాధవరెడ్డి 1973లో స్టేట్‌బ్యాంక్‌లో క్లర్క్‌గా విదులు చేపట్టిన ఆయన కడప, కర్నూలు, అన్నయ్య, ప్రకాశం జిల్లాలో పనిచేసిఅనేకమంది బ్యాంకులకు వచ్చేవారికి సేవలందించిన మాధవరెడ్డి,బ్యాంక్ మేనేజర్‌గా బాద్యతలు నిర్వహిస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ సేవలందించారన్నారు.2009లో : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌గా రిటైర్డ్ అయిన మాధవరెడ్డి సుధీర్ఘంగా 36 సంవత్సరాల పాటు అనేక బ్యాంక్‌లలో పనిచేసి పలువురి మన్ననలు పొందారన్నారు. పదవి విరమణ అనంతరం కూడా మరో బ్యాంక్‌లో కొంతకాలం పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన మాధవరెడ్డి గుండెపోటుతో మృతిచెందడం పలువురినికలవరపాటుకు గురిచేసింది. మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ అనేక మంది రైతులు, నాయకులు , ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న మాధవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మరికొందరు ప్రజలకు సేవలందించాలని వారు కోరారు. మాదవరెడ్డి కుమారులు పెద్ది చెన్న క్రిష్ణారెడ్డి, ఆనందమోహన్‌రెడ్డిలు అందరికీ సుపరిచితులు కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చి మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.





## చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు జనవరి 27 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ ఏడు నెలల పాలనలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం నుండి పురోగమనం వైపు అడుగులు వేస్తూ అభివృద్ధిని సాధిస్తుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చి 7 నెలల కాలం అవుతున్న ఈ తరుణంలో ఒకవైపు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు అవ్వడంతో పాటు మరోవైపు రోడ్ల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో తిరోగమనంలో వున్న ఏపీని పురోగమనంలో పయనింపజేస్తున్నారని వివరించారు. గతంలో వున్న వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే కమిషన్లు అడిగి భయపెట్టే వారని, చివరకు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నా జిందాల్ వారిని కూడా వాటాలు అడిగి వెనక్కు పంపిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదని విమర్శించారు. కాగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి లోకేష్ బాబు దావోస్ పర్యటనకు వెళ్లి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఐటిని పరిచయం చేసిన తరహాలో, నవ్యాంధ్ర ప్రదేశ్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తరహా కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం నుండి వివిధ రూపాల్లో నిధులు తెప్పించారని, విశాఖ ఉక్కు కు కూడా నిధులు తెప్పించారని తెలిపారు. త్వరలో దాదాపు 20 లక్షల మేర ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలు రానున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇ. వి. సుధాకర్ రెడ్డి, నాయకులు వద్ది బాలుడు, పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఇంటి స్థలాలు, సాగుభూమి సాధించేవరకు ఆగదు పోరాటం..

**కడప కలెక్టరేట్ ముట్టడిలో కే రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి..**

కడప జనవరి 27 ప్రభాతవార్త: పేదలకు ఇంటి స్థలాలు, సాగుభూమి సాధించేవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వం స్పందించకపోతే చలో అసెంబ్లీ కి పిలుపునిస్తాంమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం కడప కలెక్టరేట్ సిపిఐ నాయకులు ముట్టడి చేశారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఎన్నికల హమీలో బాగంగా పట్టణాల్లో 2సెంట్లు, గ్రమాల్లో 3సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి 5లక్షలు, 2ఎకరాల సాగుభూమి హామీ తక్షణం అమలు చేయాలని ప్రభుత్వాన్ని దిమాండ్ చేస్తున్నాము. గత ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణం పేరుతో కేవలం 1సెంటు స్థలంలో ఇండ్లు నిర్ధిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసుకోవన్న షరతులకు బయపడి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి ఇంటి నిర్మాణం పూర్తి కాకుండానే ఇండ్లును కోల్పోవలసి వచ్చింది. ఇంటి స్థలం, నిర్మాణ వ్యయం సరిపోదని నూటికి తొంబైశాతం ప్రజలు నిర్మాణానికి ముందుకు రాలేదు అన్నారు. పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాల మూలంగా ఇంటిపన్ను, నీటిపన్ను, కరెంటు బిల్లు, నిత్యావసర వస్తువు ధరలు అమాంతం పెరగిన పర్యావస్థానం, ఇంటి నిర్మాణ వ్యయం అమాంతం పెరగడం వాటి ప్రభావం ఇంటి బాడుగలు దినసరి కూలీకి పోయి జీవనం సాగిస్తున్న సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లించలేని స్థాయికి చేరుకున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. సొంతింటి కల నెరవేర్చుకోవాలన్న సంకల్పం సాకారం కాక అధికారులు, పాలక ప్రభుత్వాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా ఫలితం దక్కడంలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట శివ, ఎల్ నాగ సుబ్బారెడ్డి, వి వీరశేఖర్, ఎంవి సుబ్బారెడ్డి, పి చంద్రశేఖర్, బి రామయ్య, సుబ్బరాయుడు ఎన్ విజయలక్ష్మి, జి వేణుగోపాల్ సుబ్రహ్మణ్యం కే.సి.బాదుల్లా గంగా సురేష్, పి శ్రీరాములు, శంకర్ నాయక్, మద్దిలేటి మస్తాన్, బాల ఓబయ్య, ఇమ్మానియేల్, పివి రమణ, శివరాం, షావలి, పి భాస్కర్, సుబ్బరాయుడు, వెంకట్ రాముడు, మిడుతూరు ప్రసాద్, హృదయనాథ్, నారాయణ, శరత్, భాగ్యలక్ష్మి, హరి, మునయ్య, నాగేంద్ర, వెంకటలక్ష్మి, బ్రహ్మం, దస్తగిరి, శివశంకర్, తేజ అరుణ్ చంద్ర పాల్గొన్నారు.






## కల్లుగీత కులాల మద్యం షాపులకు గెజిట్ నోటిఫికేషన్

- ఫిబ్రవరి 5 చివరి తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి
- ఫిబ్రవరి 6న పరిశీలన, 7న డ్రా అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి
- దరఖాస్తు తో పాటు కల్లు గీత ఉపకులాల ధ్రువీకరణ పత్రం జత చేయాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి జనవరి 27ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాకు కేటాయించబడిన కల్లుగీత కులాలకు చెందిన మద్యం షాపులకు నేడు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.

సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ. కల్లుగీత కులాలకు సంబంధించి మన జిల్లాకు 11 మద్యం షాపులు కేటాయించడం జరిగింది. ఈ 11 షాపులకు సంబంధించి ఈ నెల 24న పారదర్శకంగా లాటరీ పద్ధతిలో కల్లుగీత ఉపకులాలకు షాపులు డ్రా తీయడం జరిగింది. ఇందులో రాయచోటి మున్సిపాలిటీ గౌడ్ సంఘానికి, రాజంపేట, మదనపల్లి మున్సిపాలిటీలు, రామసముద్రం, వీరబల్లి, నిమ్మనపల్లి, తంబళ్లపల్లి, కలకడ లకు ఈడిగ, బి.కొత్తకోట రూరల్ గౌడ్, నందలూరు గౌడ, పీలేరు గౌండ్ల సంఘానికి కేటాయించబడ్డాయి. అర్హులైన అందరూ ఫిబ్రవరి 5 చివరి తేదీ సాయంత్రంలోగా 5.00 గంటల్లోగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రూ. రెండు లక్షలు నాన్ రిఫండబల్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీ ప్రాంతాలకు రూ.21,66,667లు, మండల ప్రాంతానికి రూ.18,33,334 కట్టాల్సి ఉందన్నారు. ఫిబ్రవరి 5 సాయంత్రంలోగా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 6న పరిశీలన చేస్తారని, ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 10 గంటలకు షాపులకు డ్రా తీయడం జరుగుతుందన్నారు. ఈ కల్లుగీత ఉప కులాలకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. అర్హులు ఎవరైనా దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోగా ఉపకులం స్పష్టంగా పేర్కొంటూ సప్లిమెంటరీ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని తాసిల్దారులందరికీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. ఇందుకు ఒక నిర్దిష్టమైన ప్రొఫార్మాను కూడా తాసిల్దార్లకు సూచించడం జరిగింది. అర్హులైన అందరూ తాసిల్దార్ ల వద్ద ఉప కులం ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. ఈ మద్యం షాపులకు సంబంధించి ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే జిల్లాలోని రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, రాజంపేట, కోడూరు, మదనపల్లె, మొలకలచెరువు, వాయల్పాడు, పీలేరు నందలి ఎనిమిది ఎక్సైజ్ శాఖ కార్యాలయాలలో నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చు. అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. మధుసూదన్, సహాయ సూపరింటెండెంట్ వై.జోగేంద్ర, ఇన్స్పెక్టర్ యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యం ఉంటే రాజీనామా చేసి రావాలి

**- ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి**



జమ్మలమడుగు, జనవరి 27, ప్రభాతవార్త: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి ధైర్యం ఉంటే రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్ గురించి మాట్లాడే స్థాయి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి లేదని తెలిపారు. ప్రజల విశ్వాసంతో వైసీపీ పని చేస్తుందని అందుకే 2024 ఎన్నికలలో 11 సీట్లు వచ్చినా 40% ఓటింగ్‌తో ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలు అవుతున్నాయని ప్రశ్నించారు. విమర్శించేటప్పుడు పద్ధతిగా విమర్శించాలని హితవు పలికారు. వైసీపీ పని అయిపోయిందని అది అనుకుంటే ధైర్యం ఉంటే రాజీనామా చేసి రావాలని అదికి సవాల్ విసిరారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉండే ఆదినారాయణరెడ్డి విలువల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ప్రాంతానికి శాశ్వత పనులు ఏం చేశారో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. రోడ్లు వేయడం, నీరు ఇవ్వడం వంటివి ఏ ప్రభుత్వ మైనా చేస్తుందని శాశ్వతమైనా చేస్తుందని శాశ్వతమైన పని ఏం చేశారో చెప్పాలన్నారు. క్లబ్బులు పెట్టి నెలకు 2లక్షలు వసూలు చేయడం మంచి ప్రభఉత్వమా? వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి అధికారంలోకి తెచ్చుకునేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో గిరిధర్‌రెడ్డి,మోహన్‌రెడ్డిఉలవలవిశ్వనాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, మరియు టీ సౌకర్యాలను కల్పించినను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

రాయచోటి, జనవరి 27 ప్రభాత వార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు.

## ఫిబ్రవరి 7న వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

పీలేరు జనవరి 27 ప్రభాతవార్త ః



హైదరాబాదులో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న వేల గొంతుకలు, లక్షల డబ్బుల కార్యక్రమాన్ని ఈ విజయవంతం చేద్దామని ఎం.ఎస్.పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిపాక వాసుదేవరావు మాదిగ, జిల్లా నాయకులు చిన్న గోపి మాదిగ, తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, చిత్తూరు జిల్లా ఎం ఎస్ పి సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, వావిళ్ళ శివయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాశులను అక్షరాసులుగా చేయండి ఎంపీడీవో జాషువా.

రామాపురం : జనవరి 27, ప్రభాత వార్త



రాత్రిపూట విద్యాబోధన ద్వారా నిరక్ష రాశులను అక్షరాసులుగా మార్చాలని ఎంపీడీవో జాషువా మహిళా సంఘాలకు వాలంటరీ టీచర్లకు సూచించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం వీడియో ద్వారా మహిళా సంఘాల వాలంటరీ టీచర్లకు విద్యాబోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని 32 కేంద్రాలలో 320 మంది నిరీక్ష రాశులకు సంబంధించి రాత్రిపూట విద్యను నేర్పించాలని అన్నారు. రాత్రిపూట విద్య నేర్పించే మహిళా వాలంటరీ టీచర్ల నిరక్షరాసు ల సమయమును బట్టి విద్యను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ ఏవో చాంద్ బాషా. ఏపిఎం దేవసేన. మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పీలేరు పట్టణంలో ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలి

పీలేరు జనవరి 27 ప్రభాత వార్త ః



పట్టణంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టిఎల్ వెంకటేష్ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ బి ఎస్ రోడ్డు మిట్టపైన నుండి క్రాస్ రోడ్డు, చిత్తూరు రోడ్డు వరకు దుమ్ము ధూళితో అస్తవ్యస్తంగా తయారయింది. దీనికి తోడు వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుండడంతో రోడ్డు వెంట ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసులు, నరసింహులు, జంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులు

బ్రహ్మంగారిమఠం జనవరి 27




బ్రహ్మంగారిమఠం మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న జాన్సన్ ఉత్తమ అధికారిగా అవార్డును జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ బాబు జాయింట్ కలెక్టర్ అజిత్ సింగ్ జిల్లా ఎస్పీ ఈసీ అశోక్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు,అలాగే ప్రాథమిక వైద్యశాల పరిధిలోని సోమిరెడ్డిపల్లె 1 సచివాలయంలో ఏఎన్ఎంగా పనిచేయుచున్న ఆరవ వీర జోత్స్నా తమ విధుల యందు ఉత్తమ ప్రతిభ కనపరిచినందులకు గాను జిల్లా వైద్యాధికారి కె.నాగరాజు చేతుల మీదుగా ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది .అలాగే విద్యుత్ శాఖలోటౌన్ లైన్మెన్ గా ఎం రమేష్ రమేష్ కు ఉత్తమ అవార్డును మైదుకూరు డివిజన్ డిఇ భరణి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగినది ఈ ఉత్తమ అవార్డులో అందుకున్న వివిధ శాఖల్లో పనిచేస్తున్నటువంటి అధికారులు అభినందనలు వారికి తెలియజేయడం జరిగినది మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని కోరుకుంటున్నామని సహ ఉద్యోగులు తెలిపారు

### దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు

వేంపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :



దేశ సంస్క ృతి, సాంప్రదాయాలను కాపాడిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు అని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం వేంపల్లి పట్టణంలోని ఆయన కార్యాలయంలో శ్రీకృష్ణ దేవరాయల 554 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశాన్ని ఏక చక్రాధిపత్యంగా పాలించారని అన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు అని కొనియాడారు. అముక్త మాల్య గ్రంథాన్ని రచించాడని చెప్పారు. భావి తరాల వారికి మన దేశ సంస్క ృతి, సాంప్రదాయాలు గుర్తుండేలా అనేక దేవాలయాలను నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమం లో వేంపల్లి మండల జనసేన పార్టీ నాయకుడు నాగ మల్లికార్జున, కార్యకర్తలు మహబూబ్ బాషా, మహేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నాం==

## గొర్రె లకు మేకలకు నట్టల నివారణ మందులు.

రామాపురం.: జనవరి 27, ప్రభాత వార్త



మండలంలోని హసనాపురం పంచాయతీలోని పప్ప రెడ్డిగారిపల్లె గ్రామాలలో సోమవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత సీజన్లో గొర్రెలు మేకలు వ్యాధుల బారిన పడుతున్నాయన్న ఉద్దేశంతో గ్రామాలలో మేకలకు. గొర్రెలకు. నట్టల నివారణ మందులను తాపు తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలకు. మేకలకు నట్టల నివారణ మందులు తాగించామని అన్నార. పశు యజమానులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులుపశువైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

### యువగలం తో ప్రజల సమస్యలు తెలుసుకున్న నారా లోకేష్



పులివెందుల, జనవరి 27, ప్రభాతవార్త : రాష్ట్రం లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నారా లోకేష్ యువగలంపాదయాత్రఎంతగానోఉపయోగపడిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి అన్నారు. యువగళం పాదయాత్ర మొదలు పెట్టి సోమవారానికి రెండేళ్ళు అయిన సందర్భంగా పులివెందుల లోనిఆమెస్వగృహం లో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూప్రజలకు దగ్గరగాఉండేందుకుయువగళం పాదయాత్ర ఎంతో ఉపయోగ పడిందన్నారు.

## అక్రమ వాహనాలపై పోలీసులు విస్తృత దాడులు

కలికిరి, జనవరి 27, ప్రభాతవార్త: కలికిరి మండల కేంద్రంలో రికార్డులు లేకుండా అక్రమంగా నడుపుతున్న వాహనదారులపై కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో విస్తృత దాడులు నిర్వహించి వాహనదారులకు జరిమానా విధించారు. ఇటీవల జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడంతో అత్యధికంగా ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతున్నారని అదే విధంగా రికార్డులు సరిగా లేకుండా వాహనాలు నడుపుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించడం జరిగిందది. దీంతో సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి అక్రమ వాహనదారులపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకొని జరిమానా విధించారు. ఈ దాడుల్లో ఏఎస్సై మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబుల్ మనోహర్, కానిస్టేబుళ్ల గిరి, రాజా, వెంకట సిద్దులు, జిలానీ బాషా, సుబ్రమణ్యం పలువురు పాల్గొన్నారు.

## ఖాజీపేట మండలం సన్ను పల్లెలో దొంగతనం..

ఖాజీపేట, జనవరి 27, ప్రభాతవార్త: ఖాజీపేట మండలంలో దొంగలు విజృంభిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున భూమాయపల్లి గ్రామ సమీపాన ఉన్న భీమలింగేశ్వర స్వామి గుడిలో దొంగలు హుండీని కొల్లగొట్టారు. అదే రోజు సిద్ధాంతి పురం రాముల స్వామి గుడిలో దొంగలు హుండీని కొల్లగొట్టారు. అలాగే సోమవారం తెల్లవారుజామున సన్నుపల్లి గ్రామంలో తుమ్మలూరు రవీంద్రా రెడ్డి అనే వ్యక్తి ఇంటిలో దొంగలు చొరబడి 13తులాల బంగారు, లక్షా 50వేల నగదును కొల్లగొట్టారు. రవీంద్రా రెడ్డి ఇంటిపైన నిద్రిస్తుండగా దొంగలు ఇంటిలోకి చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు. దేవాలయాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఆలయ ధర్మకర్తలకు సూచించారు. త్వరలోనే కేసును ఛేదించి దొంగలను పట్టుకొని సొత్తును రికవరి చేస్తామని తెలిపారు.

## అవార్డు గ్రహీత ప్రధానోపాధ్యాయునికి సన్మానం.

కలకడ జనవరి 27 ప్రభాతవార్త ః



అవార్డు గ్రహీత అయిన ప్రధానోపాధ్యాయులు మోడెమ్ చంగల్ రాయుడు ను మండల విద్యాశాఖ అధికారి మునీంద్రనాయక్ ఉపాధ్యాయులు కలసి ఘనంగా సన్మానించారు.కోన ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మోడెమ్. చెంగల్ రాయుడు ను విద్యాశాఖ అధికారి మునీంద్ర నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చంగల్ రాయుడు మండల ,జిల్లా, రాష్ట్ర అవార్డులు వచ్చాయని ఇవి ఆయన పనితీరుకు ఇది నిదర్శనం అని గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ మెరిట్ సర్టిఫికెట్ అందుకోవడం ఆయన యొక్క అంకితభావానికి నిదర్శనమని అన్నారు. ఆయన ఏ పాఠశాలలో పనిచేసిన ఆ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుంటారు అని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులను పూలమాలలు శా లవులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివారెడ్డి, నాగమునీ నాయక్, రమేష్ కుమార్ రెడ్డి ,రెడ్డప్ప, షౌకత్ అలీ, సైరా భాను, ఝాన్సీ రాణి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

### ప్రత్యేక అలంకరణలో మల్లయ్య కొండ మహాశివుడు మల్లయ్య కొండలో భక్తుల రద్దీ.



తంబళ్లపల్లె జనవరి 27 ప్రభాతవార్త ః తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం లో స్వామివారి దర్శనానికి సోమవారం భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈవో ముని రాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట ల ఆధ్వర్యంలో స్వామివారికి ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామి లు ప్రత్యేక పూజలు, ఆకు పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో మదనపల్లి వన్ డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉత్తమ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా ఆలయంలోని భ్రమరాంబికా దేవి, వీరభద్ర స్వామి, గౌరీ మాత ఆలయం, వీరన్నగవి, ఎలకతీర్థం, భగీరథి ల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎంఈఓను సత్కరించిన ఎం.ఆర్.సి ఉద్యోగులు

పీలేరు జనవరి 27 ప్రభాతవార్త ః



ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న పీలేరు ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డిని ఎం.ఆర్.సి సిబ్బంది గౌరవంగా సత్కరించారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నుంచి ఆదివారం పీలేరు ఎంఈఓ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో సిబ్బంది, ఎంఈఓ బి. పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎం ఈ ఓ లోకేశ్వర్ రెడ్డి స్పందిస్తూ ఈ అవార్డు తనమీద మరింత బాధ్యతను పెంచిందని, అందుకు తగినట్లుగా మరింత కృషి చేస్తానని, తనపై అభిమానం చూపి సన్మానించి నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి. పద్మావతితో పాటు సి.ఆర్.పిలు జలకనూరి మురళీ ధర్ రాజు, ఎస్. నాగరాజు, ఎం. అశోక్, పి. మాధవి, ఎంఐఎస్ శిరీష, డిటిఈఓ తాజూన్, మెసెంజర్ ఆర్. సత్యనారాయణ, ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు వై. సుబ్రమణ్యం, డి. ధరనీజ విశ్రాంత ఉపాధ్యాయులు ఆదాం సాహెబ్

## ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం రోగులకు అందని ద్రాక్ష

### డివిఎంసి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు

పీలేరు జనవరి 27 ప్రభాతవార్త ః



పీలేరు పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రికి అనారోగ్యంతో రోగి వైద్యం కోసం వెళితే అవసరం ఉన్న లేకపోయినా వివిధ రక్త పరీక్షలు మరియు స్కానింగ్ లు రాయడం వారి దినచర్యలో భాగమైనది. అనారోగ్యంతో ఓ పేషంట్ ఓ డాక్టర్ సొంత ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం వెళ్ళగా ఆ పేషంట్ కి ఉన్న జబ్బుకు సరైన చికిత్స అందించకుండా ఆ పేషంట్ కి జబ్బుకు సంబంధించిన అవసరమైనటువంటి రక్త పరీక్షలు గాని, స్కానింగ్ లు గానీ అత్యవసరం కాకపోయినా వందల్లో ఫీజులు వసూలు చేస్తూ అతను అందించిన చికిత్సకు వేల రూపాయలలో వసూలు చేస్తూ రోగులను నిలువు దోపిడీకి గురి చేస్తున్న ఇలాంటి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడిపై శాఖ పరమైన చర్యలు ఉండవా? ఇలాంటి సంఘటనలు మరో ఆసుపత్రి నందు కోకొల్లలుగా జరుగుతున్న సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు ఆ వైద్యుడికి ఒత్తాసుగా సిండికేట్ వ్యాపారానికి సహాయ సహకారాలు అందిస్తున్నారేమోనని అనుమానాలు ఉన్నాయి. గతంలో డాక్టర్ పీలేరు ప్రాంతీయ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే పేషెంట్లను ఈ ఆసుపత్రి నందు సరైన సౌకర్యాలు లేవని అతను సొంత ఆసుపత్రికి వెళ్లండని చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయి .ఈ రకంగా పేషెంట్లను నిలువు దోపిడీకి గురి చేస్తున్న డాక్టర్ పై సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకొని పక్షంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయబడును.

## రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్లు పెట్టుబడులు

## తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. దే

కమలాపురం జనవరి 27 ప్రభాతవార్త



కమలాపురం నగర పంచాయతీ పరిధిలో టిడిపి కార్యాలయం లో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసిందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బృందానికి దక్కుతుంది.గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తి వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకువెళ్లి ఇంటికి ఒక వ్యాపార వేత్తను తయారు చేయడమే ముఖ్య ఉద్దేశ్యం. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా, మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి పల్లె రామ సుబ్బారెడ్డి, బోయిళ్ళ శంకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

**రాయలసీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి గండికోట పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ**

కొండాపురం, జనవరి 27, ప్రభాతవార్త :



రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టి పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రా మకృష్ణ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్యడిమాండ్‌చేశారు.సోమవారం పెద్దల ఈశ్వర్ రెడ్డి గండికోట జలాశయం ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర , ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్ వి సుబ్బారెడ్డి , కొండాపురం సిపిఐ మండల కార్యదర్శిమనోహర్‌బాబు , జేఈ సుదర్శన్ , రాంప్రసాద్ లు గండికోట ప్రాజెక్టు గురించి వివరించారు.

## అక్రమ కట్టడాలు తొలగింపు

పెనగలూరు, జనవరి 27, ప్రభాతవార్త:



పెనగళూరు మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయం నుండి పెనగళూరు బస్టాండ్ వరకు అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం ఆక్రమిత స్థలం వరకు మార్క్ వేశారు. దానికి సానుకూలంగా దుకాణాల యజమానులు ప్రతిస్పందించి తొలగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, షాపు యజమానులు పాల్గొన్నారు..

## రాయచోటి సబ్ జైలు విజిట్

కడప లీగల్, జనవరి 27, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీదేవి సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను విజిట్ చేయడం జరిగింది. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలిపారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ జైలు ఆఫీసర్, రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక ట్రాక్టర్ యజమాని ఆత్మహత్య

మదనపల్లెక్రైమ్, జనవరి 27 ప్రభాతవార్త.



జీవనోపాధికి వాయిదాల పద్ధతిలో ట్రాక్టర్ కొనుగోలు చేసి, అప్పుల పాలై వాయిదాలు చెల్లించలేనన్న మనస్థాపంతో ట్రాక్టర్ యజమాని ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున మదనపల్లె మండలం లో జరిగింది. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం దొనపల్లె గ్రామానికి చెందిన బోయ కొండప్ప కుమారుడు తలారి వెంకటరమణ(39) పది సంవత్సరాల క్రితం జీవనోపాధికై మదనపల్లెకు వలస వచ్చాడు. డివి జగన్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య అనిత కుమారుడు మహేంద్ర(12) కుమార్తె మేఘన (10) ఉన్నారు. జీవనోపాధికై 11 నెలల క్రితం ట్రాక్టర్ వాయిదాల పద్ధతిలో కొనుగోలు చేశాడు. ట్రాలీని ఇతరుల వద్ద బాడుగకు తీసుకున్నాడు. భార్యాభర్తలు ఇద్దరు కలిసి ట్రాక్టర్ మాడుగులకు వెళుతూ వారే కూలీలు గాను పనిచేస్తూ జీవించేవారు. ఇటీవల ట్రాక్టర్ బాడుగలు లేకపోవడంతో గత నెల ట్రాక్టర్ ఈ అమ్మాయి సైతం చెల్లించలేక పోయాడు. ఈ నెలలోనూ ఈఎంఐ చెల్లించ లేనన్న మనస్థాపంతో సోమవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లి అక్కడే చింతచెట్టుకు చీరతో ఉరి వేసుకున్నాడు. స్థానికులు గమనించేసరికి మృతి చెంది ఉండడంతో తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిఐ కళా వెంకటరమణ ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మానవత సంస్థకు విశ్రాంత ఉపాధ్యాయురాలు వితరణ

పీలేరు జనవరి 27 ప్రభాతవార్త ః



పీలేరు పట్టణం , పద్మావతి నగర్ చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు సద్దల లక్ష్మీదేవి తన భర్త విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సద్దలకృష్ణయ్య (శ్రీ శ్రీ శ్రీ రౌద్ర అంకాలమ్మ దేవస్థానం పునర్నిర్మాణ కర్త మరియు మాజీ చైర్మన్ )13 వ వర్ధంతి పురస్కరించు కుని ఆయన జ్ఞాపకార్థం సందర్భంగా మానవత సంస్థకు రూ.10000/రూపాయలు విరాళంగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడు తూ పీలేరుకు చెందిన మానవత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయాన్ని ఇస్తున్నట్లు చెప్పారు. తమ విరాళాన్ని చెక్కు రూపంలో మానవత సంస్థ నిర్వాహకులు శెట్టి సుబ్రమణ్యం, వెంకట సురేష్, కృష్ణమూర్తి, పోతంశెట్టి రమేష్ , రహత్ భాష, అక్రం భాష, అశోక్ కుమార్, నాగరాజు లకు అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సద్దల హేమ ప్రసాద్ భవాని శేఖర్, రాజేశ్వరి, పుష్పలత, పాల్గొన్నారు. తమ సంస్థ కు విరాళమిచ్చిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

### . ఉత్తమ ఏఎల్ఎం గా ఎంపికైన అమీన్. ఏఎల్ఎం అమీన్ కు ప్రశంసలు.

తంబళ్లపల్లె జనవరి 27 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ పరిధిలో విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న ఆమీన్ కు గత ఆదివారం ఉత్తమ ఏఎల్ఎం గా ప్రశంస పత్రాన్ని జిల్లా ఎస్ ఈ చంద్రశేఖర్ అందజేశారు. అమీన్ ఎంపికపై సోమవారం ఏఈ శేషుబాబు, లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, కుక్క రాజు పల్లి, కన్నె మడుగు, తంబళ్లపల్లె పరిధిలోని విద్యుత్ శాఖ లైన్మెన్లు, ఏఎల్ఎంలు, డ్యూటీ ఆపరేటర్లు, కోటకొండ రైతులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి ప్రశంసలు అందజేశారు.

### విద్యుత్ శాఖలో ఎఈ గా పూర్తి బాధ్యతలు చేపట్టనున్న మస్తాన్

రామసముద్రం, జనవరి 27 ప్రభాతవార్త



రామసముద్రం మండలంలో విద్యుత్ శాఖలో ఇంచార్జ్ ఎఈ విధులు నిర్వహిస్తున్న మస్తాన్ కు ఆదివారం ఎఈగా పూర్తి బాధ్యతలు సంబంధిత ఉన్నతధికారులు ఆదేశాలు జారీ చేయడంతో డిఈ హరి ప్రసాద్, సహచరసిబ్బంది,వివిధపార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయనను దుశ్శాలతో సన్మానించి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతనిఖీ



రామసముద్రంజనవరి 27 ప్రభాతవార్త మండలంలోని అన్ని పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా ఆరోగ్య పెన్షన్ల తనిఖీ ప్రక్రియ మంగళవారం జరుగుతుందని ఎంపీడీవో భాను ప్రసాద్ తెలిపారు. నెలకు రూ.15వేలు పెన్షన్ పొందుతూ మంచానికి, వీల్‌చైర్లకు పరిమితమైన 15 మంది పెన్షన్‌దారులు మస్క్యులర్ డిస్ట్రోఫి, యాక్సిడెంట్ ప్రభావిత వ్యక్తులకు నేడు జిల్లా వైద్య బృందం చే తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పెన్షన్ దారులు అందరూ అందుబాటులో ఉండాలని కోరారు.

### ముగ్గురి మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన మేఐహెల్ప్యూ ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 27 ప్రభాత వార్త :



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గుర్తు తెలియని వ్యక్తి ఎర్రగుంట్ల లో ఆక్సిడెంట్ లో మరణించగా, నరసింహ అనే వ్యక్తి సూసైడ్ లో మరణించగా మరో గుర్తుతెలియని వ్యక్తి నీటిలో పడి చనిపోయారు. ఈ ముగ్గురి మృతదేహాలను మార్చురీ నందు ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు.

## కలకడ ఎస్సై రామాంజనేయుల కు ఉత్తమ అవార్డు

కలకడ జనవరి 27 ప్రభాతవార్త ః



కలకడ సర్కిల్లో పరిధిలోని కలకడ ఎస్సై రామాంజ నేయులకు ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు.76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ ఫెరడ్లులో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు

### రక్తదానం చేద్దాం.. ఆపద సమయాల్లో ఉన్న వారి ప్రాణాలు కాపాడుదాం

వాల్మీకిపురం, జనవరి 27 ప్రభాతవార్త:: ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వలన ఆపద సమయాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారు అవుతామని సామాజిక సేవకురాలు సాగుబడి లావణ్య రెడ్డి అన్నారు. సోమవారం వెల్విషర్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో స్థానిక గంగమ్మ గుడి వీధిలో రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో యువత పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, నిర్వాహకులు సాగుబడి ఆనంద రెడ్డి, కార్తికేయ రెడ్డి, లక్ష్మీకాంత, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

### .రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఒంటిమిట్ట సీఐ బాబు

సిద్దవటం, జనవరి 27, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి సోమవారం రాత్రి ప్రజలకు సీఐ బాబు, సిద్దవటం పోలీసు లైన్ క్రాస్ వద్దఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అవగాహన లేకుండా వాహనాలు నడపకూడదని ట్రాఫిక్ నియంత్రణ పాటించాలని ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ ఉండకూడదని ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్సై సుబ్బరామచంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాలలో విప్లవాత్మక మార్పుకు లోకేష్

**యువగళం పాదయాత్ర నాందిటిడిపి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు**

రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త



రాష్ట్ర రాజకీయాల్లో నారా లోకేష్ రెండేళ్ల క్రితం నిర్వహించిన యువకులం పాదయాత్ర విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్రాజు అన్నారు.యువగళం ఒక ప్రభంజనంలా మారిందని అన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభమై సోమవారం నాటికి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసేకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారుఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

## దాత సహకారంతో పోలేరమ్మ ఆలయ అభివృద్ధి పనులు

**- రూ.5 లక్షల సొంత నిధులతో రహదారి ఏర్పాటు**



గాలివీడు, జనవరి 27(ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని శెట్టివారిపల్లి, పూసలపేట వద్ద ఉన్న శ్రీ పోలేరమ్మ ఆలయ అభివృద్ధి పనులకు గాను దాత స్థానిక టీడీపీ నాయకులు మారువేణి ఆనంద్‌కుమార్ రూ.5 లక్షలు తన సొంత నిధులతో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగాచిలకలూరిపేట నుండి పోలేరమ్మ దేవాలయం వరకు దాదాపు 600 మీటర్ల మేర మట్టిరోడ్డును ఏర్పాటు చేశారు. అంతేగాక గ్రామస్తులతో కలిసి పోలేరమ్మ,ఆంజనేయస్వామి ఆలయాల చుట్టూ ఉన్న కంపచెట్లు, పిచ్చిమొక్కలను జేసీబీ యంత్రాల సాయంతోతొలగించారు. ప్రతి ఏటా పోలేరమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతున్న దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం రహదారి పనులు, పారివుధ్య పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. తన సొంత నిధులతో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ దాతను అభినందిస్తున్నారు.

## పాత పట్టాలపైనే గృహాలు మంజూరు చేయాలి

**- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్**

గాలివీడు, జనవరి 27(ప్రభాతవార్త):
పాత పట్టాలపైనే గృహాలు మంజూరు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం చేనేత అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ కోరారు. మండల పరిధిలోని గోపనపల్లి గ్రామం చవడగడ్డపల్లె గ్రామస్తుల కోరిక మేరకు సోమవారం తహసీల్దార్ భాగ్యలతో, ఆర్ఐ బాలాజీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాకు గతంలో 477/2ఏ3 సర్వే నెంబర్లు ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున పట్టాలిచారు.. వాటి స్థానంలో కొంత మంది గృహాలు నిర్మించుకున్నామన్నారు. ఇంకొంత మంది జీవనోపాధి కోసం వలస వెళ్లగా, కొంత మంది పునాదులు నిర్మించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి మారుతీశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు చల్ల రెడ్డయ్య, మండల అధ్యక్షులు డి.శీను, దేవపట్ల రెడ్డప్ప, రామచంద్ర, రామాంజులు, శ్రీనాథ్, గణేష్, వెంకటయ్య, కృష్ణ, నరసింహులు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 29న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

గాలివీడు, జనవరి 27(ప్రభాతవార్త):
ఈ నెల 29వ తేదీన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ అధ్యక్షురాలు పద్మావతమ్మ అధ్యక్షతన ఈ మండల సాదారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు తమశాఖలకు సంబంధించిన అభివృద్ధి నివేదికల జిరాక్స్ ప్రతులను ఈ నెల 28వ తేదీలోగా మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు సకాలంలో హాజరై సహకరించాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ కోరారు.

## 3న శ్రీ పంచముఖ విఘ్నగణపతి విగ్రహ ప్రతిష్ఠ

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాత వార్త )



అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం యం. జి పురం పంచాయతి లో నూతనంగా నిర్మించిన శ్రీ పంచముఖ విఘ్నగణపతి స్వామి దేవస్థానం లో ఫిబ్రవరి 3వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరగనుందని నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులు పాటు వేడుకగా జరగనున్న విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

## అన్నమయ్య జిల్లా బాధిత రైతాంగాన్ని ఆదుకోండి

**ఏపీ 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంక దినకర్ కు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ విజ్ఞప్తి**

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )



అన్నమయ్య జిల్లాలో బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ ఏపీ 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ కు సోమవారం విజ్ఞప్తి చేశారు. సాయి లోకేష్ విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంక దినకర్ గారిని సచివాలయంలోని ఆయన చాంబర్లో కలవడం జరిగినది ఇటీవల లంక దినకర్ అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కు సమీక్షా సమావేశం కు విచ్చేసిన సందర్భంగా ఆయన దృష్టికి పలువురు ప్రజలు, ఎన్ డి ఏ నాయకులు వివిధ రకాల సమస్యలను ఆయన దృష్టికి తేవడం అయినది. వాటి పరిష్కార నిమిత్తం ఈరోజు చైర్మన్ ను మై లొకేషన్ కలిసి కరువు రైతాంగం సమస్యల పై విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఇటీవల అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల్లో వచ్చినటువంటి కరువు దృష్ట్యా కేంద్ర బృందం పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది . సాయి లోకేష్ విజ్ఞాపన పత్రంపై లంక దినకర్ కేంద్ర వ్యవసాయ శాఖ మాత్యులు శివరాజ్ సింగ్ చౌహన్ దృష్టికి అన్నమయ్య జిల్లా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించవలెనని విన్నవించినట్టు తెలిపారు. ఇందుకు సాయి లోకేష్ చైర్మన్ లంక దినకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వికలాంగ విద్యార్థి సయ్యద్ అస్లాం కి భరోసా ఇచ్చిన యువనేత అబ్దుల్లా..



కడప కార్పొరేషన్ జనవరి 27 ప్రభాతవార్త:
కడప 28వ డివిజన్ బుచ్చర్ వీధి ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 5 వ తరగతి చదువుతున్న వికలాంగ విద్యార్థి సయ్యద్ అస్లంకు ట్రై సైకిల్ అందిస్తామని టిడిపి నాయకుడు బి.అబ్దుల్లా మాటిచ్చారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ఎంతో ప్రతిభతో చదువుతున్న విద్యార్థి అస్లాం చదువుకు అంగవైకల్యం అడ్డు రాదని నిరూపించడం జరిగిందన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తో చర్చించి ట్రై సైకిల్ అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇందుకు అధ్యాపకులు, విద్యార్థులు అబ్దుల్లాను కృతజ్ఞతలు తెలిపారు.

## అనర్హులను గుర్తించేందుకే పింఛన్ల పరిశీలన



వీరపునాయునిపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :
ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లలో అనర్హులను గుర్తించేందుకే పింఛన్ల పరిశీలన చేస్తున్నట్లు ఎంపీడీవో చంద్ర మోలీశ్వర్ తెలిపారు. మండలం లోని ఎన్.పాలగిరి గ్రామంలో సోమవారం పింఛన్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగుల పెన్షన్లను వైద్య బృందం ఇంటింటికి వెళ్లి తనిఖీ చేశారు. వీరిలో అనర్హులు ఎవరైనా ఉంటే ప్రభుత్వానికి నివేదికలు పంపించి తొలగిస్తామని ఆయన తెలిపారు

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



జమ్మలమడుగు, జనవరి 27, ప్రభాతవార్త: పోలీసు శాఖలో కార్యదీక్షతో విధులు నిర్వహించిన ముద్దనూరు హెడ్ కానిస్టేబుల్ ఇజ్రాయిల్‌కు రిపబ్లిక్ డే సందర్భంగా అధికారులు ప్రశంసా పత్రం అందజేశారు. ఆదివారం కడపలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ చేతుల మీదుగా ఇజ్రాయిల్ ప్రశంసా పత్రం అందుకున్నారు.

## సిబ్బంది పనితీరుపై ఆగ్రహం

దువ్వూరు, జనవరి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని గుడిపాడు గ్రామ సచివాలయంలో పసనిచేస్తున్న సచివాలయ సిబ్బంది పనితీరుపై ఎంపీడీఓ రామకృష్ణయ్య ఆగ్రహం వెలిబుచ్చారు. గత 4నెలలుగా సిబ్బంది పనితీరులో ఎటువంటి మార్పులు లేకపోవడంతో సోమవారం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా సచివాలయంలో పనిచేస్తున్న కార్యదర్శితో పాటు ఇతరులు కూడ సక్రమంగా విధులు నిర్వహించడం లేదని పేర్కొన్నారు. ఈ సచివాలయ సిబ్బంది పనితీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ ఎంఈఓకు ఎస్టీయూ ఘన సన్మానం



పెండ్లిమర్రి, జనవరి 27, ప్రభాతవార్త: జిల్లా స్థాయిలో పెండ్లిమర్రి మండల విద్యాశాఖాధికారి-2 గంగాధర్ నాయక్‌ను ఉత్తమ మండల విద్యాశాఖాధికారిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్ముందు ఇలాంటి పురస్కారాలు మరెన్నో పొందాలని మండల ఎస్టీయూ సన్మానంతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది.

## నారా లోకేష్ యువగలం పాదయాత్ర రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసిన మంత్రి



రాయచోటి, జనవరి 27ప్రభాత వార్త
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గలం పాదయాత్ర ఈనెల 28వ తేదీ కి రెండు సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి తమ క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా అంధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ



పులివెందుల, జనవరి 27, ప్రభాతవార్త : శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతిని పురస్కరించుకుని పులివెందులలోని శ్రీ వీరనారాయణ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల ఆశ్రమంలో పులివెందుల శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీవీ9 విలేకరి కార్తీక్, సాక్షి విలేకరి ఓం ప్రకాష్, అంబకపల్లి బాబు, నక్క విజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు పని భారాన్ని తగ్గించాలి..

లక్కిరెడ్డిపల్లె; జనవరి 27, ప్రభాతవార్త
పంచాయతీ కార్యదర్శులకు తమ విధులకు మించిన అప్పగించి పని భారాన్ని ఎక్కువగా పెడుతున్నారని కార్యదర్శులకు పనిభారాన్ని తగ్గించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షడు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో రెడ్డెయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేలు ఏక కాలంలో 100 శాతం చెయాలని కార్యదర్శులపై తీవ్ర వత్తిడి తెస్తున్నారని ఒకే సారి మిస్సింగ్ జిటిజన్ సర్వే, నాన్ రేసిడెన్సియల్ సర్వే, ఎన్పిసిఐ సర్వే, హౌసోల్డ్ జియోటాకింగ్ సర్వే, పిఎస్సిఏ సర్వే, అప్పగించారని దీంతో సిబ్బంది కొరత ఉన్న మాపై అధిక భారాన్ని మోపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జయశ్రీ.గణేష్,రాజేష్,బేణుగోపాల్,సిరిబాబు, ఇమాంభాష,మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసు సకాలంలో నడపాలని మంతికి దిన్నెపాడు ప్రజలు వినతి..

లక్కిరెడ్డిపల్లె; జనవరి 27, ప్రభాతవార్త
రాయచోటి నుంచి లక్కిరెడ్డిపల్లె వయా దిన్నెపాడు మీదుగా కడపకు వెల్లే బస్సు సర్వీసును సకాలంలో నడపాలని దిన్నెపాడు ప్రజలు సోమవారం రాయచోటి మంత్రి కార్యాలయంలో రోడ్డు రవాణా క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రామ ప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వీలైనంత వరకు ఈ బస్సు సర్వీసును యధావిధిగా నడపాలని వారు మంత్రిని కోరారు. రోజుకు 5 లేదా 6 సార్లు తిప్పాలని వారు మంత్రిని కోరినట్లు టిడిపి రాష్ట్ర కార్య ... నిర్వహణ కార్యదర్శి శంకారపు జయరాం తెలిపారు స్పందించిన మంత్రి మండిపల్లె రామ ప్రసాద్ రెడ్డి వీలైనంత వరకు బస్సు సర్వీసు పరిస్కారం కోసం కృషి చేస్తామని హామి ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫకీరయ్య ధర్మరాజు పల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం..



కడప కార్పొరేషన్ జనవరి 27 ప్రభాతవార్త:
విద్యార్థులు చదువుల్లో రాణించాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా అన్నారు. కడప నగరం 28వ డివిజన్లోని బుచ్చర వీధి ఉర్దూ పాఠశాలలో వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆరిఫుల్లా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు త్యాగాల వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని చెప్పారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆ కొట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ యువ టిడిపి నాయకుడు అబ్దుల్లా, పాఠశాల హెడ్మాస్టర్ దావూద్, శ్రీనివాసులు, ఫక్రుద్దీన్, శివ, యాస్మిన్ సుల్తానా, నూరి, శ్వేతా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

## శిల్పారామంలో అలరించిన చిన్నారుల నృత్యాలు..



కడప కార్పొరేషన్ జనవరి 27 ప్రభాతవార్త:
కడప శిల్పారామంలో సా. 6.30 గం కు సాంస్కృతిక కళావేదిక మీద మిస్సా మూవీ వారి సహకారంతో కడప నగరానికి చెందిన పొడార్ ఇంటర్నేషనల్ స్కూల్ వారిచే శాస్త్రీయ నృత్యం, పల్లె జానపదాల నృత్యము, సినీ గీతాల నృత్యము లకు విద్యార్థి విద్యార్థులు వేసిన స్టెప్పులకు ప్రేక్షకుల మదిని ఎంతో ఆనందింప చేశాయి. పుణ్యభూమి నాదేశం, మేమే ఇండియన్స్, కొండ కోనల్లో వంటి దేశభక్తి పాటలు స్ఫూర్తినిచ్చాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాల అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి, ఫీల్డ్ సూపర్వైజర్ పి మధుసూదన బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ విజయమాధవి పాల్గొన్నారు.

## పనులు చేసే సమయంలో ఎలక్ట్రీషియన్లు జాగ్రత్తలు పాటించాలి



వేంపల్లి, జనవరి 27, ప్రభాతవార్త : ఎలక్ట్రీషియన్లు పనులు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వేంపల్లి ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు హకీమ్, మండల శాఖ అధ్యక్షుడు ముని కుమార్ లు పేర్కొన్నారు. వేంపల్లి లో సోమవారం జాతీయ ఎలక్ట్రీషియన్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అలాగే కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు అంతా ఐకమత్యంగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ఘనత - వరల్డ్ స్కూల్ చెస్ ఛాంపియన్ షిప్ కు అర్హత



వేంపల్లి, జనవరి 27, ప్రభాతవార్త :
ఈనెల 17 నుంచి 21 వరకు కాకినాడ జిల్లా పెద్దాపురం శ్రీ ప్రకాశ్ సినర్జీ పాఠశాలలో నిర్వహించిన నేషనల్ స్కూల్ చెస్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు తలరి తను శ్రీ, తలరి కౌశిక్ లు విశేష ప్రతిభను కనబరిచి వరల్డ్ స్కూల్ చెస్ ఛాంపియన్ షిప్ కు అర్హత సాధించారు. ఈ విజయాలు మా పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాయని అన్నారు. విద్యార్థుల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## ర్లింగ్ పోటీల్లో రాణించిన గురుకుల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



కమలాపురం జనవరి 27 ప్రభాతవార్త
జమ్ము అండ్ కాశ్మీర్లోని గుల్మార్గ్ ఈనెల 15 న జరిగిన నాల్గవ జాతీయ కర్లింగ్ ఛాంపియన్ షిప్2025 పోటీల్లో పాల్గొన్నకమలాపురంలోని డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థిని బి.దీక్షిత బాలికల విభాగం, మిక్స్డ్ డబుల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ మరియు 9వ తరగతి విద్యార్థిని బి. హారిక మిక్స్డ్ డబుల్స్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు.విద్యార్థినులు దీక్షిత మరియు హారిక లను ఎమ్మెల్యే పుత్ర.కృష్ణ చైతన్య రెడ్డి శాలువా కప్పి అభినందించారు.

## నేడే చౌక దుకాణాల డీలర్ల భర్తీకి ఇంటర్వ్యూలు

కలికిరి, జనవరి 27, ప్రభాతవార్త: కలికిరి మండలంలోని గుట్టపాలెం పంచాయతీలో చౌకదుకాణం 3, 5, 6లకు ఈనెల 28వ తేదీ అదే విధంగా 29న కలికిరి పంచాయతీలోని 4, 2, 10, 11, 18, 19, 20, 28, 30 చౌకదుకాణాల డీలర్ల భర్తీ కోసం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తెలిపారు.చౌకదుకాణాల కోసం ఇప్పటికే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అభ్యర్థులందరూ మంగళవారం ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటీ విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.మంజులకు ప్రశంసా పత్రం

కలికిరి, జనవరి 27, ప్రభాతవార్త: కలికిరి మండల కేంద్రంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.మంజులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రశంసా పత్రం అందజేశారు. అన్నమయ్య జిల్లాలోని రైతుల సంక్షేమం కోసం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త మంజుల, సిబ్బంది కృషి చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం సూపరింటెండెంట్ శ్రీలక్ష్మీ రుక్మిణికి, ఏడబ్ల్యూడబ్ల్యూగా విధులు నిర్వహిస్తున్న జి.వెంకటరమణలకు కలెక్టర్ ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు.

## ప్రకృతి వ్యవసాయమే శిరోధార్యం



సుండుపల్లి, జనవరి27,ప్రభాతవార్త:
సుండుపల్లి మార్కెట్ నందు ప్రకృతి వ్యవసాయసిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయరైతులు పండించిన కూరగాయలను ఆకుకూరలను స్టాల్ పెట్టి ప్రజలకు ప్రకృతి వ్యవసాయం గురించి పి.ఆంజనేయులు సి ఆర్ పి వివరిస్తూ నేడు రసాయన పురుగు మందులు వాడి భూమాత నిస్సారం అవడమే గాక ఈ ఆహారం తిన్న ప్రజలు కూడా అనేక రోగాలు బారిన పడితున్నారని రసాయని క ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయవిధానం లో కాషాయాలు, ద్ర వ ణా లు వాడాలని నిస్సా ర మైనభూమిని మన ఆరోగ్యాని కాపాడు కోవాలని వివరించారు. ఇందులో ఎమ్ రామమోహన్, ఎల్ వన్, యం. రామాంజనేయులు మోడల్ మేకర్, ఎస్. వెంకటయ్య ఎల్ టు, బి . రాజు నాయక్ ఎల్ టు,ఐసిఆర్‌పిలు.టీ. రామాంజనేయులు, సుమలత, కొండమ్మ, బి. ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు

## అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్ .ఎస్. సి స్టడీ మెటీరియల్ పంపిణీ



కమలాపురం జనవరి 27 ప్రభాతవార్త
కమలాపురం నగర పంచాయతీ పరిధిలో బాలికల గురుకుల పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 77మంది విద్యార్థినులకు "శ్రీ పాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి" ఆధ్వర్యంలో ఉచిత ఎస్. ఎస్. సి. స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎస్ఐ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. స్టడీ మెటీరియల్ ఎస్సై చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, రాబోవు పదవ తరగతి పరీక్షలను కష్టపడి చదివి,మంచి మార్కులు సంపాదించి మంచిపేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి అధ్యక్షుడు కొండల భరద్వాజ రెడ్డి,మీకోసం విష్ణు వర్ధన్ , అభి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎన్.విజయ్ బాబు,పాఠశాల సిబ్బంది విద్యార్థినులు , తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూములను ఆక్రమణకు గురికాకుండా చూడాలంటూ తాసిల్దారులు ఫిర్యాదు.

వీరబల్లి, జనవరి 27, ప్రభాతవార్త:
మండలంలోని గుర్రప్ప గారి పల్లె పంచాయతీ లో సీటికే హరిజనవాడ ,సిటీకే తవటపల్లె ,గుర్రప్ప గారి పల్లె గ్రామస్తులు కలిసి తమ పట్టా భూములను మైనింగ్ వారు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని , మా పట్టా భూములను ఆక్రమణకు గురికాకుండా చూడాలంటూ సోమవారం గ్రీవెన్స్ లో స్థానిక తాసిల్దార్ శ్రావణి కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రైతులు మాట్లాడుతూ 60 సంవత్సరాల క్రితం మాకు పట్టా ఇచ్చారని అక్కడ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఆ భూములు తప్ప మరి వేరే భూములు మాకు లేవని, ఆ భూములే మా జీవనానికి ఆధారమని చెప్పారు. వెంటనే ఆమె స్పందించి మీకు ఇచ్చిన పట్టాలు భూముల రికార్డులను పరిశీలించి , తప్పకుండా న్యాయం చేస్తామని ఆమె రైతులకు తెలిపారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలు

వీరబల్లి, జనవరి 27, ప్రభాత వార్త:
మండలంలో పశు ఆరోగ్య శిబిరాయలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు వీరబల్లి మండలం లోని మట్లి గ్రామం లోని ఎల్లంపల్లి మరియు బిఎంఆర్ పల్లి నందు పశు ఆరోగ్య శిబిరమును నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ వారి పరిధిలో ఈ శిబిరాలను మండలంలో నిర్వహించడం జరుగుతున్నది. డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో జయప్రకాష్, జెవిఓ రాజేంద్రన్ , ఎల్ ఎస్ ఏ సిద్ధమ్మ, వి ఏ చెల్లు గణేష్ , ఎల్ స్ ఏ ప్రియాంక మరియు వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతులను పరిష్కరిస్తాం.. కమిషనర్ మనోజ్ రెడ్డి..



కడప కార్పొరేషన్ జనవరి 27 ప్రభాతవార్త:
కడప నగర వాసుల సమస్యలను పరిష్కరిస్తామని కడప కార్పొరేషన్ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి అన్నారు. సోమవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో కడప వాసుల నుంచి అర్జీలు స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ పార్క్ దగ్గర ఉన్న ఫుడ్ స్టాల్స్ లో ఉన్న ఫుడ్ ఐటమ్స్ టెస్టింగ్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. దోమల నివారణకు కడప నగరంలో ఉన్న 50 డివిజన్లో రెండు పర్యాయలు ఫాగింగ్ చేపట్టాలని మలేరియా అధికారులను ఆదేశించారు. రోడ్డులో అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని కూడా చెప్పారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.రాకేష్ చంద్రం, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.ఎం. చంద్రశేఖర్, రెవెన్యూ ఆఫీసర్లు కన్నయ్య, విజయభాస్కర్, ఇంజనీర్లు ధనలక్ష్మి, రాజేష్, వేణుగోపాల్, మేనేజర్ గుర్రప్ప, శానిటరీ సూపర్వైజర్ భరత్ కుమార్, సిటీ ప్లానర్ రమణ, పాల్గొన్నారు.

## రెడ్డి కృతిక జన్మదినం సందర్భంగా అంధులకు అన్నదానం, వస్త్రదానం



పులివెందుల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :
పులివెందుల పట్టణంలోని రెడ్డమ్మ పెయింట్స్ ప్రొప్రైటర్. బాలు కుమార్తె రెడ్డి కృతిక తొమ్మిదవ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు బాలు, నందిని, అమ్మమ్మలు జయమ్మ, నారాయణమ్మలు పట్టణంలోని శ్రీ వీర నారాయణమ్మ అంధుల ఆశ్రమంలోని అంధులకు సోమవారం వస్త్రదానం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వృద్ధాశ్రమంలోని అంధులకు రెడ్డి కృతిక చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులకు అన్నదాన చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తూ పేదల ఆకలి తీర్చాలని అన్నారు.

## నిజ నిర్దారణ చేసి పరిష్కరించాలని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్

### కడప వారికి జిల్లా రెవెన్యూ అధికారులకి ఆదేశాలు



ఎర్రగుంట్ల జనవరి 27 ప్రభాతవార్త
పాత కలమల్ల గ్రామం లోని సర్వే నెంబర్ 127 నందు వెలసిన శ్రీ సిదేశ్వర స్వామి దేవాలయ మాన్యం ప్రభుత్వ ఇనాం 63 ఎకరములను దేవాలయము కి నిత్యం దూప,దీప నైవేద్యాలు వంటి క్నైకర్యముల నిర్వహణ కొరకు రేనాటి ప్రాంతాన్ని పరిపాలించిన ధనుంజయ మహారాజు గారు ఇవ్వడమైనది స్పందించిన కలెక్టర్ గారు ఈ సున్నితమైన అంశం నీ 15 రోజుల్లోపు సమగ్రమైన విచారణ దర్యాప్తు జరిపి రికార్డ్స్ ఆధారం గా నిజ నిర్దారణ చేసి పరిష్కరించాలని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కడప వారికి జిల్లా రెవెన్యూ అధికారులకి ఆదేశాలు ఇచ్చారు

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

పులివెందుల, జనవరి 27, ప్రభాతవార్త :
పదో తరగతి విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు కావడానికి ఎస్ టి యు ఏపీ అకాడమిక్ కమిటీ తయారు చేసిన ఎస్ఎస్ సి స్టడీ మెటీరియల్ ను రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి అంగడి నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు రీ, విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా అకడమిక్ కన్వీనర్ విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.టెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ) సోదరుడు మారెడ్డి మాధవరెడ్డి సౌజన్యంతో సింహాద్రిపురం మండలం లోని ఎనిమిది ఉన్నత పాఠశాల లలోని 300 మంది విద్యార్థుల కు సింహాద్రిపురం మండల విద్యాశాఖధికారులు 1,2 ఎం ఓబులేసు , బి ప్రభుదాస్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందని,తెలిపారు. ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా కలదని పేర్కొన్నారు. వచ్చే ఎస్ఎస్ సి ఫలితాల్లో 100 ఫలితాలు సాధించడానికి అందరూ కృషి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ టి యు నాయకులు అంగడి నాగేంద్ర,, కె. విజయ భాస్కర్ రెడ్డి, కె. విజయవర్ధన్ రెడ్డి, సి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి



బ్రహ్మం గారిమఠం జనవరి 27
సాహితీ సమరాంగణ చక్రవర్తి తెలుగు భాషా ఉద్ధారకుడు శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతిని శ్రీకృష్ణదేవరాయ బలిజ అన్నదాన సంఘం అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బొల్లు రామ్మోహన్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన శ్రీకృష్ణదేవరాయల సేవలు మరువలేనివి అన్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ఎన్నో ఆలయాలను నిర్మించి ఆధ్యాత్మికతను చాటి చెప్పారని అలాగే చెరువులను తవ్వించి రైతులను ఆదుకున్న మహనీయుడని వారు కొనియాడారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, జనవరి 27ప్రభాత వార్త

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య జిల్లాలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకుండా అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు.

## విపక్ష నాయకుల విమర్శలే జగన్ పోరాట పటిమకు నిదర్శనం

### వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు జనవరి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలోని విపక్ష నాయకుల విమర్శలే జగన్ గుండె బలం, పోరాట పటిమకు నిదర్శనమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు వైసీపీ సీనియర్ నేత విజయసాయిరెడ్డి రాజీనామా పై విపక్ష నాయకులు ఎవరికి తోచిన విధంగా వారు వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన ఖండించారు. జగన్ ద్వారా పదవులు అధికారం అనుభవించిన వారు పార్టీ అధికారంలో లేనప్పుడు జగన్ ని వదిలి పోవడంపై వారి విజ్ఞతకే వదిలేయాలన్నారు.

## లైన్ మెన్ వెంకటసుబ్బయ్య సేవలకు గుర్తింపు ..



బద్వేలు అర్బన్, జనవరి 27 , ప్రభాత వార్త

విద్యుత్ శాఖలో సేవలందించిన లైన్ మెన్ వెంకటసుబ్బయ్య జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యుత్ శాఖ డీఈ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లైన్ మెన్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కష్టపడే వారికి ఎప్పుడు ఫలితం ఉంటుందని, ఈ సేవా పత్రం తనకు గుర్తింపు ఇవ్వడంతో పాటు తన బాధ్యతను మరింత పెంచిందని అందుకు అనుగుణంగా తన వంతు సేవలందించి ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రవర్తన తో మెలిగి వారి వారి పనులు చేసుకుంటూ పోతుంటే ఎప్పటికైనా విజయం వారిని వరుస్తుందని తెలిపారు. క్రమశిక్షా తో మన పని మనం చేసుకుంటూ పోవాలన్నారు. తన సేవలను గుర్తించినందుకు అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బద్వేల్ టౌన్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా షర్మిల రాణి బాధ్యతలు





బద్వేల్ అర్బన్ జనవరి 27 ప్రభాత వార్త :

బద్వేల్ టౌన్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ గా మేరీ షర్మిల రాణి బాధ్యతలు చేపట్టారు,కి పలువురు విద్యుత్ శాఖ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించే లక్ష్యంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు, టౌన్ పరిధిలో ఎక్కడ విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు, రాబోవు వేసవికాలంలో కూడా ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా లో వోల్టేజ్ ఉన్న ప్రాంతంలో కెపాసిటీ పెంచి అవసరమైన చోట నూతన ట్రాన్స్ఫార్మ్ లు కూడా ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు, నూతనంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన మేరీ షర్మిల రాణి కి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులయప్ప మరియు పలువురు ఏఈలు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## బాలికలు క్రీడల్లో రాణించాలి ఖేలో ఇండియా క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే




మదనపల్లి క్రైమ్, జనవరి 27 ప్రభాతవార్త.

బాలికలు చదువుతోపాటు క్రీడారంగంలో కూడ రాణించాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖేలో ఇండియా అస్మిత అండర్ 17 బాలికల ఫుట్ బాల్ లీగ్ పోటీలు ఆయన ప్రారంభించారు. ఈ పోటీలలో శ్రీవేద, చెంబాకూరు, వశిష్ఠ, సీటీఎం , చంద్రమాకులపల్లె, ఉర్దూ మున్సిపల్ స్కూల్, కన్నెమడుగు, వాల్మీకిపురం నుండి బాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ చిన్నపుడు తను ఆడిన ఫుట్ బాల్ ఆటను గుర్తుకు వస్తుందన్నారు.

## బద్వేల్ విద్యుత్ శాఖ రూరల్ ఏఈఈ గా శివకుమార్ బాధ్యతలు స్వీకరణ





బద్వేల్ అర్బన్ జనవరి 27 ప్రభాత వార్త : బద్వేల్ విద్యుత్ శాఖలో ఏఈ గా పనిచేస్తున్న శివకుమార్ ప్రస్తుతం బద్వేల్ రూరల్ ఏఈఈ గా బాధ్యతలు స్వీకరించారు, వారికి విద్యుత్ శాఖ సిబ్బంది పలువురు సాధర్వంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్ మాట్లాడుతూ బద్వేల్ రూరల్ పరిధిలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు, ఎక్కడైనా విద్యుత్ సమస్యలు సంభవిస్తే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు, తాము ఏఈగా బాధ్యతలు చేపట్టడం తమపై బాధ్యత మరింత పెరిగిందని ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో బద్వేల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులయప్ప, పోరుమామిళ్ళ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె, మహేష్ సీ,కే దీన్నే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాలరావు,1104 యూనియన్ నాయకులు మరియు సిఐటియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ విజయంలో నారా లోకేష్ పాదయాత్ర ఓ ప్రధాన ఘట్టం

### ; యువత ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని నడపడంలో లోకేష్ ది ప్రత్యేక శైలి



బద్వేలు, జనవరి 27 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ విజయంలో నారా లోకేష్ పాదయాత్ర ఓ ప్రధాన ఘట్టమని బద్వేల్ టిడిపి యువ నేత రితేష్ రెడ్డి పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి లోకేష్ పాదయాత్ర సోమవారం నాటికి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రితేష్ మాట్లాడుతూ నాటి వైసిపి పాలనలో రాష్ట్రం ఎన్నో సంవత్సరాలు వెనుకబడి పోవడంతో దానిని గాడిలో పెట్టేందుకు లోకేష్ , ముఖ్యమంత్రి చంద్రబాబు లు నిరంతరాయంగా కష్టపడుతున్నారన్నారు. ఇందులో భాగంగానే దావోస్ పర్యటన పూర్తిచేసుకుని రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో సఫలీకృతులయ్యారన్నారు. నేటి కూటమి ప్రభుత్వ విజయంలో లోకేష్ పాదయాత్ర ప్రధానమన్నారు. రాష్ట్రంలో అపార మౌలిక సదుపాయాలతో ఆయన చేపట్టబోతున్న అత్యుత్తమ పాలసీలను పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు తేనన్నట్లు తెలిపారు. ఇది యువతకు మంచి అవకాశం అన్నారు. యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని నడపడంలో చంద్రబాబు, అలాగే లోకేష్ లు తమదైన శైలిలో పార్టీని నడిపిస్తున్నారన్నారు. బిల్ గేట్స్ ,టాటా చైర్మన్ చంద్రశేఖర్ లాంటి ప్రముఖ దిగజాలతో రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషి ఎన్నో సత్ఫలితాలను ఇస్తుందన్నారు .అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేరుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ పురస్కారానికి బాలకృష్ణ ఎంపిక కావడం చాలా సంతోషం

### - సిద్దవటం మండల తెలుగు తమ్ముళ్లు



సిద్దవటం, జనవరి 27, ప్రభాతవార్త: నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయమని సిద్దవటం తెలుగు తమ్ముళ్లు తెలిపారు. సోమవారం విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నట వారసుడిగా సినీ రంగంలోకి వచ్చిన బాలకృష్ణ 30 ఏళ్లుగా సినీ రంగానికి విశేష సేవలు అందించారన్నారు. ఆయనకు పద్మభూషణ్‌కు ఎంపిక చేయడం చాలా హర్షనీయమని సిద్దవటం మండల పార్టీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి దశరథ రామానాయుడు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్, జోహర్‌బాషా, ఎంపీటీసీ ప్రతినిధి టక్కోలు సిరిగిరెడ్డి శంకర్‌రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్ నాయుడు తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 554 జయంతి వేడుకలు

కాశి నాయన, జనవరి 27, ప్రభాత వార్త

పోరుమామిళ్ల మండలంలోని చెరువు కట్టపై సోమవారం శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయలసీమ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సమితి అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, రచయిత రామ్మోహన్ లు మాట్లాడుతూ కృష్ణదేవరాయల పాలనలో అష్టదిగ్గజ కవులతో పాటు రాయలసీమ ఎంతో ఆనందంగా ఉండేదన్నారు.

# వెలుగుస్కూల్‌లో వృద్ధులకు చీరలు పంపిణీ



మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో వృద్ధులకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. పట్టణంలోనిమల్లికార్జునథియోటర్‌యాజమాన్యం కుళ్ళాయిస్వామి రెడ్డి తల్లి లక్ష్మిదేవమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదానంతో పాటు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో థియోటర్ యాజమానులు ఇందిరమ్మ, వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటి, సిబ్బంది పాల్గొన్నారు.

# పివికే ఫౌండర్ రమేష్‌కు డాక్టరేట్ ప్రధానం



మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :

గత 20ఏళ్ళుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బెంగుళూరులో ఉన్న పివికే పౌండర్ మర్రిపాడు రమేష్‌కు డాక్టరేట్‌ను సోషల్ సర్వీస్ విభాగంలో భారత్ వర్చువల్ యూనివర్శిటి ఫర్‌పీస్ అండ్ ఎడ్యుకేషన్ బెంగుళూరు వారు ప్రధానం చేశారు.

# భారత్ షూటింగ్ బాల్‌జట్టుకు మదనపల్లె క్రీడాకారుడు



మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :

భారత్ షూటింగ్ బాల్ జట్టులోకి మదనపల్లెకు చెందిన క్రీడాకారుడు మహమ్మద్‌యాసప్‌బాషా ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షులు రమణారెడ్డి తెలిపారు. నేపాల్‌దేశంలో ఫిబ్రవరి 1నుంచి 3వతేది వరకు జరిగే ఏసియన్ షూటింగ్‌బాల్ పోటీల్లో పాల్గొనే భారత జుట్టలోకి రాష్ట్రం నుంచి అన్నమయ్యజిల్లా మదనపల్లె క్రీడాకారుడు ఎంపికయ్యారన్నారు. క్రీడాకారుడు ఈనెల 30న ఢిల్లీలో జరిగే శిక్షణాశిబిరంలో పాల్గొంటారన్నారు. భారత్‌జట్టులోకి ఎంపికైన క్రీడాకారున్ని రాష్ట్ర షూటింగ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి పరుసురాముడు అభినందనలు తెలిపారు. అన్నమయ్యజిల్లా కార్యదర్శి గౌతమి నరేష్, ఉపాధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, సాగర్, కోశాధికారి సాయిశేఖర్‌రెడ్డి, సభ్యులు అభినందనలు తెలిపారు.

# జపాన్ యూనివర్శిటి ఇంటర్నషిప్‌కు మిట్స్ విద్యార్థులు



కురబలకోట, జనవరి 27 ప్రభాతవార్త :

జపాన్‌లోని ఐజూ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక ఇంటర్నసిప్‌కు మిట్స్ విద్యారులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఏడుమంది విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఇంటర్నషిప్ ప్రోగ్రామ్‌కు ఎంపికై వెళ్ళినట్లు ఆయన తెలిపారు. స్ట్రాటర్జి ఆఫ్ ఇంటర్‌నేషనల్‌ప్రోగ్రామ్స్, సెంటర్ ఫర్‌లాగింగ్ అండ్ ప్రమోషన్, డైరెక్టర్ సీనియర్ అసోసియేట్ ప్రొపెసర్ తాటూక్కి కవబుచి మార్గదర్శకంగా ప్రొపెసర్ ఉదయ్‌కిరణ్‌రాగే ఆధ్వర్యంలో రెండు నెలలు పాటు ఈ ఇంటర్నషిప్ విద్యార్థులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో పల్లవి, మానస, ఆయిషా, సాయిగణేష్, బిందుశ్రీ, ఈశ్వరీ శివాణి,జశ్వంత్ విద్యార్థులు ఈ ఇంటర్నషిప్‌లో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు

# ఎలక్ట్రీషియన్ల అభివృద్ధికి పాటుపడతాం: ముక్కా సాయి వికాస్ రెడ్డి.

రైల్వే కోడూరు జనవరి 27 ప్రభాత వార్త:

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక ఎలక్ట్రిషియన్ అభివృద్ధికి పాటు పడతామని రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాసిరెడ్డి అన్నారు. సోమవారం ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో ఎలక్ట్రిసిన్ డే 6 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఎలక్ట్రిషన్ లకు ఒక గది నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని అన్నారు. 250 ఎలక్ట్రిషన్ల కుటుంబాలకు ప్రమాదవశాత్తు ఏమైనా వాటెల్లితే ఇన్సూరెన్స్ చెల్లిస్తామని అన్నారు. అదేవిధంగా వారికి అవసరమన్న సందర్భంలో అన్ని విధాల అందుబాటులో ఉండి సేవలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హవెల్స్ వెంకటరామరాజు, పోతురాజు నవీన్, కొప్పరపు అరవింద్, కొరముట్ల నరసింహులు, మోహన్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు. అనంతరం టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.




# ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటుపరం చేస్తే ఉపేక్షించం

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :

సర్వజన జిల్లా బోధనా ఆసుపత్రి, మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తే ఉపేక్షించేంది లేదంటూ అఖిలపక్ష నాయకులు తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ వద్ద బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెలగౌతం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు వైకాపా, కాంగ్రెస్, సిపిఐ, ఏఐటియుసి, సిఐటియు. అనుబంధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ మురళి, క్రిష్ణప్ప,సాంబశివ, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు మహాధర్నాలో పాల్గొన్నారు.

# కురబలకోటలో అంగవైకల్య ఫింఛన్లు తనిఖీ



కురబలకోట, జనవరి 27 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలో సోమవారం అంగవైకల్య ఫింఛన్లను ప్రభుత్వ వైద్యుల కమిటి బృందం తనిఖీ నిర్వహించారు. గత ప్రభుత్వ హాయాంలో అంగవైకల్య ఫింఛన్లు అర్హత లేనివారు పొందారని ఆరోపణలు రావడంతో కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయి తనిఖీకి ఆదేశించింది. ఇందులో భాగంగా వైద్యబృందం మండలంలో అంగవైకల్యం(15000)పింఛన్లు తనిఖీ చేశారు. కురబలకోట మండలంలో 113 అంగవైకల్య పింఛన్లు ఉన్నాయని ఈనెల 30వ తేది వరకు ఫింఛన్లు తనిఖీ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. వైద్యబృందం వెంట ఎంపిడిఓ, వెల్ఫేర్‌అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తమశాఖచే అందిచేసేవలు మండలవాసులు అందుకోండి

## ఎస్‌బిఐ మేనేజర్ భానుప్రకాష్



నిమ్మనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఎస్‌బిఐ శాఖ సోమవారం నుంచి లావాదేవీలు జరుగుతున్నాయి. అదే విధంగా శుక్రవారం వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్‌బిఓహెచ్‌ఆర్ మేనేజర్ శీరిష, హెచ్‌ఆర్ రిస్కు ఆఫీసర్ చంద్రశేఖర్‌లు పాల్గొనగా బహువిశాలంగా నిర్మించిన సుధాకర్‌రావు(టిడిపి మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు) భవనంలో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సిఎస్‌పి మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహిత తహశీల్దార్‌కు సన్మానం



రామసముద్రం, జనవరి 27 ప్రభాతవార్త :

మండల తహశీల్దార్ నిర్మలాదేవికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్‌కార్యాలయంలోరెవెన్యూసిబ్బంది నిర్మలాదేవికి ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిటని నారాయణరెడ్డి, ఆర్ఐ వసీమ్ మహ్మద్, సీనియర్ అసిస్టెంట్ రెడ్డప్ప, మండల సర్వేయర్ నాగరాజు, రెహమాన్, జగదీస్, రఘురామ్, మహమ్మద్‌బాషా, మమత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు కార్పోరేషన్ రుణాలు

కురబలకోట, జనవరి 27 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం బిసిలకు కార్పోరేషన్ రుణాలు మంజూరు చేసిందని ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. వెనుకబడిన కులాలు వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రుణాలను మంజూరుచేసిందని ఆయన తెలిపారు. కురబలకోట మండలానికి 102 రుణాలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఇందులో బిసిజనరల్ మెడికల్ 2, ఓబిఎంఎంఎస్ 8,కాపు 8, రెడ్డి 2, ఈబిసి 2, బిసిఏ 12, బిసిబి 10, బిసిడి 9, బిసి ఈ 9 యూనిట్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారందరూ ఓబిఎంఎంఎస్ వైబెసైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ చేయాలి

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :

మొలకలచెరువు మండలం గుడిపల్లె గ్రామం చెరువుకిందపల్లె వద్ద గల చెన్నప్పగారి గడ్డ సొస్త్రియ భూములు సర్వేనెంబర్ 9/లో 1,2,3,4లో ఉన్న 275 ఎకరాలు వ్యవసాయ కూలీలైన దళిత గిరిజనులకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు క్రిష్ణప్ప డిమాండ్ చేశారు. సోమవారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజనప్ప, మురళి, ఉత్తన్న, మల్లికార్జున, వెంకటరమణ, హరి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ఘని రాజంపేట షామీర్ భాషకు ఘన సన్మానం

రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త రాజంపేటలో వాలీబాల్ క్రీడలో ఎంతోమందిని విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చి దిద్దిన ఘనత విశ్రాంత ఫిసికల్ డైరెక్టర్ షామీర్ భాష దేనని మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ,గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంబావు వెంకట రమణ అన్నారు. క్రీడాకారుల ఘని గా రాజంపేట ను తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కంబాయిగారి నరసింహ, తెలుగుదేశం నాగినేని నాగేశ్వర్ నాయుడు,రమణ,మేకా నరసింహ,పీరు సాహెబ్ ,దగ్గుపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరం నూతన కమిటీ ఎన్నిక



బద్వేల్ అర్బన్, జనవరి 27, ప్రభాత వార్త

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి పోరుమామిళ్ల రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతీ శిశుమందిరం పాఠశాలలో సోమవారం నూతన ఎన్నుకోవడం జరిగింది. ప్రబంధకారిణి కమిటి అధ్యక్షులు గా పల్లె రమేష్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గా పెద్ది సుధాకర్ , కోశాధికారి గా సింధే వినోద్ కుమార్ మరియు సంచాలిత సమితి అధ్యక్షులు గా అరవ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి గా బోలా నారాయణ, కోశాధికారి గా ఆవుల బాల నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన కమిటీగా ఎన్నికైన అధ్యక్షులు రమేష్ రెడ్డి, మరియు పలువురు మాట్లాడుతూ ఈ పాఠశాల కు అధ్యక్షుడుగా ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని వచ్చే విద్యాసంవత్సరానికి ఈ పాఠశాల ను ఉన్నతవిద్యా పాఠశాల గా అభివృద్ధి చేసి కావలసిన భవనాలను ఏర్పాటుచేస్తానని సభాముఖంగా తెలియజేశారు .సమావేశం లోని పురప్రముఖులందరూ వీరికి అభినందనలు తెలియజేశారు.

## ఫిబ్రవరి 5న చలో విజయవాడ ప్రోగ్రాం జయప్రదం చేయండి

### - ఎమ్మార్పీఎస్ రాష్ట్రష కార్యదర్శి మునెయ్య

సిద్దవటం, జనవరి 27, ప్రభాతవార్త: ఫిబ్రవరి 5వ తేదీన ఎస్సీ వర్గీకరణ సాధన కోసం విజయవాడలో జరిగే కార్యక్రమానికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన సిద్దవటం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముని చంద్ర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ కార్యదర్శి మునెయ్య మాట్లాడుతూ వచ్చే నెల 5వ తేదీన బుధవారం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం విజయవాడ ఐలాపురం కన్వెన్షన్ హాల్లో జరిగే కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన కోసం హాజరుకావాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునిచంద్ర, ఉపాధ్యక్షులు సంగటి వెంకట సుబ్బయ్య, తదితర ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన స్వచ్ఛ నిత్యపూజ కోన

సిద్దవటం, జనవరి 27, ప్రభాతవార్త: సిద్దవటం మండలంలోని లంకమల్ల అభయారణ్యం వంతాటిపల్లె గ్రామం నిత్యపూజేశ్వర కోనలో ఆదివారం సుముకి అన్నపూర్వేశ్వర స్వామి సన్నిదానాల్లో అపరిశుభ్రతను పూర్తిగా తొలగించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించినట్లు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గుడి బడి సేవలో భాగంగా నిత్యపూజ కోనలో పంచలింగాలు, కోనేరు నిత్యపూజ స్వామి సన్నిధానం, నిత్యపూజకోన నడక మార్గంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి సేవ చేసుకోవడం ఎంతో గొప్ప విషయమని వారు తెలిపారు. సేవకులు పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థాలను రేంజ్ అధికారి కళావతి మరియు అటవీ శాఖ సిబ్బంది సమక్షంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం పరమేశ్వర్‌రెడ్డి, లక్ష్మీదేవి తదితర సేవకులు పాల్గొన్నారు.

## ట్రావెల్స్ బస్సు బోల్తా11మందికి గాయాలు



దువ్వూరు, జనవరి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని కడప-కర్నూల్ జాతీయ రహదారిపై గుడిపాడు వద్ద సోమవారం తెల్లవారుజామున ట్రావెల్స్ బస్సు బోల్తా పడటంతో 11మందికి గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి..హైదరాబాద్ నుండి చిత్తూరుకు వెల్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గుడిపాడు వద్ద అదుపు తప్పి టైర్ పగిలిపోవడంతో రోడ్డు ప్రక్కన బోల్తా పడింది. దీంతో ట్రావల్స్ బస్సులో 30మంది ప్రయాణిస్తుండగా 11మందికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో చిత్తూరుకు చెందిన జయప్రకాష్, విజయ, క్రిష్ణన్ మరో 8మంది ఉన్నారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన చంద్రశేఖర్ కూడ గాయపడ్డాడు. ప్రమాద సంఘటన తెలిపి వెంటనే అక్కడ ఉన్న స్థానికులు 108వాహణం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ వినోద్‌కుమార్ పరిశీలించి అక్కడ ఉన్న ప్రయాణీకులను వేరు బస్సుల్లో వెల్లేందుకు ఏర్పాటుచేశారు. డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ట్రావెల్ బస్సు బోల్తా పడిందని ప్రయాణీకుడు జయప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

# కురబలకోటలో డ్రైనేజి వ్యవస్థ మెరుగు

కురబలకోట, జనవరి 27 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కురబలకోట అస్తవ్యస్థ డ్రైనేజి అభివృద్ధికి చర్యలు చేపట్టారు. కురబలకోటలోని ప్రశాంతనగర్, మెయిన్‌బజారు, బస్టాండు, మాలపల్లె, ఎస్‌సి కాలనీ, పొగడాలవారిపల్లె రోడ్డు,డిఆర్ నగర్ తదితర వీధుల్లో రూ.50లక్షల వ్యయంతో మురుగునీటి కాలువలను చేపట్టినట్లు సర్పంచ్ సుక్కా సుజాత తెలిపారు. దీంతో మురుగునీరు వ్యవస్థ మెరుగుపడడంతో పారిశుద్ధ్యం కూడా మెరుగుపరిచినట్లు ఆమె తెలిపారు. ప్రతిరోజూ మురుగుకాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి బ్లీచింగ్, పెనాయిల్‌లను చల్లడం జరుగుతోందన్నారు. గృహిణులు ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయకుండా చెత్త ఆటోలు వీధుల్లోకి వచ్చినపుడు వేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు.